News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :29 | ఖమ్మం | శుక్రవారం,మార్చి 15, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణలో కాంగ్రెస్‌దే హవా!

17 లోక్‌సభ స్థానాల్లో 10 హస్తానికే

బీజేపీ-4, బీఆర్ఎస్-2, మజ్లిస్-1

ఏపీలో టీడీపీ కూటమికి ఘనవిజయం

మొత్తం 25 సీట్లలో 20 గెలిచే చాన్స్

ఉత్తరాదిన మళ్లీ బీజేపీ ప్రభంజనం

పలు రాష్ట్రాల్లో కమలం క్లీన్‌స్వీప్

ఏబీపీ-సీ ఓటర్ ఒపీనియన్ పోల్

తెలంగాణలో బీజేపీ 8 సీట్లు

గెలుస్తుందని నెట్‌వర్క్ 18 సర్వే వెల్లడి

సీకే న్యూస్ హైదరాబాద్ : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ 10 స్థానాలను కైవసం చేసుకోనుందని ఏబీపీ- సీ ఓటర్ ఒపీనియన్ పోల్ అంచనా వేసింది. మొత్తం 17 స్థానాల్లో బీజేపీ 4, బీఆర్ఎస్ 2, ఎంఐఎం 1 స్థానం గెలవవచ్చని పేర్కొంది. కాగా, ఓట్ల విషయానికొస్తే.. కాంగ్రెస్ 43 శాతం, బీఆర్ఎస్ 28 శాతం, బీజేపీ 25 శాతం, ఎంఐఎం ఒక శాతం ఓట్లను దక్కించుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఏపీలో

వివరాలు 2లో..

# ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు

## రేషన్ కార్డులు లేకపోయినా ప్రభుత్వ పథకాలు అందుతాయి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం
- ప్రతి ఏడాది ప్రతి నియోజకవర్గంలో 3,500 మందికి ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని హామీ



సీకే న్యూస్ హైదరాబాద్ : హుజుర్ నగర్ లో రామస్వామి గట్టు సమీపంలోని సింగల్ బెడ్ రూమ్ ఇండ్ల పైలాన్ ను ఈరోజు (మార్చి14)న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, గృహ, రెవెన్యూ మరియు నీటి, పౌర సరఫరాల శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి 35000 ఇళ్లు మంజూరు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేవాలయ భూములు కొనుగోలు చేసి హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలని మనసారా కోరుకున్నానని ఆయన అన్నారు. మరో ఆరునెలల్లో హుజుర్ నగర్ లో ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తామని మాట ఇచ్చారు. 2009 లో తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 2160 ఇండ్ల నిర్మాణం 80 శాతం పూర్తి చేశానన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదని ఉత్తమ్ చెప్పుకొచ్చారు.
ఇప్పుడు రూ. 70 కోట్లతో పునః నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. హుజూర్ నగర్ ప్రజల ఆశీస్సులతో 7సార్లు గెలిచానని అన్నారు. ఇక్కడ ఇంటర్నేషన్ రెసిడెన్షియన్ స్కూల్, 100పడకల హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని, కాంగ్రెస్ హయాంలోనే హుజూర్ నగర్ అభివృద్ధి జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 4లక్షల 50వేల ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. త్వరలో రేషన్ కార్డ్ లేనివారికి రేషన్ కార్డు ఇస్తామని, 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. 2160 ఇళ్ల నిర్మాణానికి రూ.74.80 కోట్లు మంజూరు చేస్తామని పొంగులేటి ప్రకటించారు. గత ప్రభుత్వ చేసిన తప్పుల వల్లే నీళ్లు ఇవ్వలేక పోయామని, కరువు వచ్చిందని

వివరాలు 2లో..

## తలకు బలమైన గాయంతో ఆసుపత్రిలో మమతా బెనర్జీ...



- నుదుట రక్తపుగాయంతో మమతా బెనర్జీ
- ఓ ప్రమాదంలో గాయపడ్డారంటున్న టీఎంసీ వర్గాలు
- కోల్ కతాలోని ఎస్ఎస్ కేఎం ఆసుపత్రికి తరలింపు

వివరాలు 2లో..

## భారత్ అమోఘం.. ఐరాస ప్రశంసల జల్లు

- సగటు ఆయుర్దాయం, తలసరి ఆదాయం విషయంలో అద్భుత పురోగతి సాధించిందంటూ మెచ్చుకోలు
- 2023-24 మానవాభివృద్ధి సూచీలో 134వ స్థానంలో నిలిచిన భారత్
- 1990తో పోల్చితే 49 శాతం మెరుగుపడిన స్కోరు

వివరాలు 2లో..

# నేడు హైదరాబాద్‌కు మోదీ రాక

- మల్కాజిగిరి నియోజకవర్గంలో రోడ్ షో
- అనంతరం రాజ్‌భవన్‌కు.. అక్కడే బస
- రేపు నాగర్‌కర్నూల్.. 18న జగిత్యాలలో సభ
- ఎన్నికల ప్రచారంలో కమలం దూకుడు



సీకే న్యూస్ హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కమలం పార్టీ స్పీడు పెంచింది. మెజారిటీ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా పార్టీ జాతీయ అగ్రనేతలు స్వయంగా రంగంలోకి దిగారు. పది రోజుల వ్యవధిలో ప్రధాని మోదీ రెండోసారి రాష్ట్రంలో పర్యటించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రెండు రోజుల కిందట వచ్చి, సంస్థాగత బలోపేతంపై రాష్ట్ర పార్టీకి దిశానిర్దేశం చేశారు. బీజేపీ సోషల్ మీడియా వారియర్స్‌తో పాటు పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పైస్థాయి క్యాడర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీజేపీ ముఖ్య నేతలతో భేటీ అయి పోలింగ్ బూత్‌ల పటిష్ఠత ఆవశ్యకతను వివరించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ శు క్రవారం మరోసారి రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఆయన మూడు రోజుల పాటు పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు నగరంలో మోదీ రోడ్ షోను నిర్వహించినట్లుగానే ఈసారి కూడా బీజేపీ అదే విధంగా

వివరాలు 2లో..

# పిఠాపురం నుంచి నిలబడుతున్నా

ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉంది

ఎంపీగా పోటీపై త్వరలోనే నిర్ణయం

ఆంధ్రుల భవిత కోసం సీట్ల త్యాగం తప్పలేదు: పవన్




సీకే న్యూస్ హైదరాబాద్ : "సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయమని కొందరు, ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లాలని మరికొందరు కోరుతున్నారు. నాకు మాత్రం ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉంది. దత్తాత్రేయుడి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభుడు జన్మించిన పవిత్ర మైన నేలగా పేరుగాంచిన పిఠాపురం నుంచి పోటీకి నిలబడుతున్నాను" అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పవన్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్న ఉత్కంఠకు తెరదించారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ఈ మేరకు ప్రకటించారు. జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనసేన సోషల్ మీడియా ప్రతినిధులతో పవన్ సమావేశమయ్యారు. ఎంపీగా పోటీ చేయాలని చాలామంది సూచిస్తున్నారని, దానిపై త్వరలోనే ఒక నిర్ణయం

వివరాలు 2లో..

# వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి

- త్వరలో ఎన్నికలు... వాలంటీర్లపై జిల్లా కలెక్టర్లకు సీఎస్ జవహర్ రెడ్డి కీలక ఆదేశాలు
- వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగానూ ఉండరాదని స్పష్టీకరణ
- వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ఈసీ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్టేనని వెల్లడి

వివరాలు 2లో..



# చంద్రబాబు పేరు చెబితే.. అక్కాచెల్లెమ్మలకు ఆయన చేసిన వంచన, దగా గుర్తొస్తాయి

- ఒక్క గుర్తుండిపోయే పథకాన్ని చంద్రబాబు తీసుకురాలేదంటూ ముఖ్యమంత్రి ధ్వజం
- చంద్రబాబు పేరు చెబితే.. ఒక్క మంచి కూడా గుర్తుకురాదంటూ మండిపాటు
- దత్తపుత్రుడి పేరు చెబితే.. వివాహ వ్యవస్థను భ్రష్టుపట్టించిన మోసగాడు గుర్తొస్తాడంటూ ఎద్దేవా
- పవన్ ఓ మ్యారేజ్ స్టార్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఒకరికి విశ్వసనీయత, మరొకరికి విలువలు లేవన్న సీఎం జగన్
- వాగ్దానాలపై చంద్రబాబు సంతకం పెట్టి మరీ మోసం చేశారని విమర్శ



సీకే న్యూస్ హైదరాబాద్ :నంద్యాల జిల్ల బసగానపల్లెలో వైఎస్ఆర్ ఈసీబీ నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. చంద్రబాబు పేరు చెబితే.. అక్కాచెల్లెమ్మలకు ఆయన చేసిన వంచన గుర్తొస్తుందని అన్నారు. పొదుపు సంఘాల మహిళలకు ఆయన చేసిన దగా గుర్తొస్తుందని దుయ్యబట్టారు. అసలు చంద్రబాబు పేరు చెబితే.. ఒక్క మంచి కూడా గుర్తుకు రాదన్నారు. ఒక్క గుర్తుండిపోయే పథకాన్ని బాబు తీసుకురాలేదని సీఎం జగన్ విమర్శించారు. ఇక దత్తపుత్రుడి పేరు చెబితే.. అక్కాచెల్లెమ్మలకు వివాహ వ్యవస్థను భ్రష్టుపట్టించిన మోసగాడు గుర్తొస్తాడని, ఐదేళ్లకొకసారి కార్లను మార్చేసినట్లు భార్యలను మార్చే ఓ మ్యారేజ్ స్టార్ అని జనసేనానిని

వివరాలు 2లో..

# రుణాలివ్వడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి



- వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలను బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచన
- వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపులో వన్ టైం సెటిల్మెంట్ చేయాలని సలహా
- బ్యాంకర్లు వ్యాపారాలను ప్రోత్సహించాలన్న భట్టివిక్రమార్క

వివరాలు 2లో..

# నేటి నుంచి ఒంటి పూట బడి



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లల్లో శుక్రవారం నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. ఎండలు మండిపోతుండడంతో ప్రతి యేడు మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకొని ఒంటిపూట బడులను నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు.

వివరాలు 2లో..

# ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు

- మొదటి పేజీ తరువాయి
ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్, ధరణి పేర్లు చెప్పుకొని దోచుకున్న సొమ్మును బయటపెడతామని మంత్రి పొంగులేటి శపథం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చాలా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఉత్తమ్ కుమార్ రెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువేనని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తాను చాలా మాస్ లీడర్ అని, స్పీకర్ కుర్చీలో కూర్చొబెట్టి సోనియా గాంధీ నా నోరు మూయించారని చెప్పారు. గత ప్రభుత్వం అప్పుల చేసి పోయినా, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## నేటి నుంచి ఒంటి పూట బడి

- మొదటి పేజీ తరువాయి
పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో 'పది' పరీక్షలు పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. ఈ విద్యాసంవత్సరం చివరిరోజైన ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, తరగతుల నిర్వహణ అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని సూచించింది. దీనితో ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒంటి పూట బడుల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని సూచించారు. ఫిబ్రవరి చివరి వారం నుంచి ఉదయం 7 గంటల నుంచే సూర్యుడు ప్రతాపం చూపిస్తుండగా మార్చిలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ 36నుంచి 38 డిగ్రీలకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మార్చి చివరి వారంతో పాటు ఏప్రిల్‌లో మరింత ఎండలు ముదురుతాయని, ఒంటిపూట బడి సమయాన్ని ఎండల తీవ్రతను బట్టి తగ్గించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ఈనెల 18 నుంచి 'పది' పరీక్షలు

పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థులకు డిసెంబర్ నుంచే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, గాలి, వెలుతురు, మంచినీటి వసతి, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులు ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున పరీక్షా కేంద్రాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. పరీక్షా సమయానికి 5 నిమిషాల ఆలస్యంగా వచ్చిన వారిని సైతం పరీక్ష రాసేందుకు అనుమతించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కొంత ఊరట చెందారు.

## నేడు హైదరాబాద్‌కు మోదీ రాక

- మొదటి పేజీ తరువాయి
ప్లాన్ చేస్తోంది. మూడు పార్లమెంటు నియోజకవర్గాలకు కలిపి ఒక కేంద్రంలో ప్రధాని ఎన్నికల ప్రచారం కొనసాగించేలా రాష్ట్ర పార్టీ ప్రణాళిక రూపొందించింది. ఇందుకు అనుగుణంగా మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ సెగ్మెంట్లకు కలిపి శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జరిగే రోడ్ షోలో మోదీ పాల్గొంటారు. మీర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరి చౌరస్తా 1.3 కి.మీ మేర ఈ రోడ్ షోను భారీ ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. శుక్రవారం సాయంత్రం 4.50 గంటలకు ప్రధాని ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. 5 గంటల నుంచి 6 గంటల వరకు రోడ్ షోలో పాల్గొంటారు. మల్కాజ్‌గిరి చౌరస్తాలో ప్రసంగిస్తారు. అనంతరం, ప్రధాని రాజ్‌భవన్‌కు వెళ్లి బస చేస్తారు. శనివారం ఉదయం 11 గంటలకు బయలుదేరి నాగర్‌కర్నూలులో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి ఈ సభను ఏర్పాటుచేశారు. అనంతరం గుల్బర్గా బయలుదేరి వెళతారు. తిరిగి 18న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ సెగ్మెంట్లకు సంబంధించి ఈ సభను ఏర్పాటు చేసినట్లు బీజేపీ వర్గాలు వివరించాయి.

### రేవంత్‌కు అభద్రతా భావమెందుకు?: లక్ష్మణ్

కాంగ్రెసకు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అభద్రతా భావంతో మాట్లాడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఎంపీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగాలనే కోరుకుంటున్నామని.. కానీ నిలబెట్టుకోలేకపోతే వారి కర్మ అని అన్నారు. రాష్ట్రంలో 12కు పైగా స్థానాల్లో బీజేపీ విజయం ఖాయమని మాజీ ఎంపీ, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఓటమికి, ఆ పార్టీ పతనానికి అహంకారమే కారణమని మాజీ ఎంపీ, బీజేపీ మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థి సీతారాం ఢిల్లీలో విమర్శించారు. ప్రజలే ఆ అహంకారాన్ని అణచివేశారని తెలిపారు.

## పిఠాపురం నుంచి నిలబడుతున్నా

- మొదటి పేజీ తరువాయి
తీసుకుంటానని చెప్పారు. 2024 ఎన్నికల్లో జనసేన పోటీచేసే 21 స్థానాల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ ఉండేలా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలని పవన్ పిలుపునిచ్చారు. టీడీపీ, బీజేపీతో కూడిన పొత్తును అందరూ ఆశీర్వదించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనసేన, బీజేపీ, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తామని, ఏ ఒక్క పథకం ఆగిపోకుండానే ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. "వచ్చే ఎన్నికల్లో మనం గెలుస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ముందుకు సాగుతాం. జగన్ చేసిన తప్పులు కర్మల రూపంలో అనుభవించక తప్పదు. ఇంతమంది జనంతో కన్నీరు పెట్టించిన ప్రభుత్వం ఆ కన్నీటితోనే కూలిపోతుంది. జగన్‌ది అధికార దాహం, మదం. అధికారం కోసం ఎంతకైనా దిగజారే వ్యక్తి. ఎవరినీ వదిలేది లేదు. అప్పు చేసిన డబ్బులు పంచుకుంటూపోతే శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతే ఈ ముఖ్యమంత్రికి కూడా పడుతుంది" అని పవన్ హెచ్చరించారు. 'జనసేనకు ఓట్లు పెరిగాయి, బలం పెరిగిందని ప్రత్యేక ఈగోతో వెళ్తే సీట్లు పెరిగేవి. కానీ సగటు మధ్యతరగతి మనిషి ఈ వైసీపీ ప్రభుత్వం పోవాలని బలంగా కోరుకునే కోరికకు అడ్డంకులు ఏర్పడేవి. ఐదు కోట్ల ఆంధ్రుల భవిత కోసం ఎన్నికల్లో పోటీచేసే సీట్లు కొన్ని త్యాగం చేయక తప్పలేదు' అని పేర్కొన్నారు.

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ప్రారంభం



వరంగల్ జిల్లా గీసుకొండ మండల పరిధిలోని కొమ్మల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం చేయవద్దని రాత్రింబవళ్లు కష్టపడి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
మార్చి 21 నుండి 29వ తేదీ వరకు గీసుకొండ మండలంలోని కొమ్మల గ్రామ పరిధిలో జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఏర్పాట్లపై గురువారం కొమ్మాల దేవస్థా నం. సమీపంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లక్షలాదిగా వచ్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తుల జాతర సౌకర్యార్థం మంజూరు చేసిన పనులను జాతర దగ్గర పడుతున్న ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని రెండు మూడు రోజులలో రాత్రింబవళ్లు కష్టపడి పనులు పూర్తి చేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.
ప్రత్యేకంగా ఈ జాతరకు రాజకీయ పవబండ్లు వస్తాయని జాతరలో ఎలాంటి గొడవలు కానీ శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున పోలీస్ శాఖ వారు ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని రాజకీయ పార్టీలకు సూచనలు చేసి ప్రశాంతమైన వాతావరణం లో శాంతియుతంగా జాతరను విజయవంతం చేయుటకు సహకరించాలని కోరారు.
జాతరకు వచ్చే భక్తులకు అనుగుణంగా టాయిలెట్లు. నీటి సదుపాయం విద్యుత్ సదుపాయం మొదలగు జాతర పనులను మరియు పారిశుద్ధ్యం వంటి పనులను పూర్తి చేసి ఉండాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమీక్షకు ముందుగా కొమ్మాల నుండి అనంతారం వరకు బి టి. రోడ్డు పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తర్వాత జాతర పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్వయంగా తిరిగి పరిశీలించారు. అనంతరం దేవాలయ ప్రధాన ద్వారం వద్ద టెంకాయ కొట్టి జాతరను ప్రారంభించారు.

## వైస్సార్ విగ్రహం ఆవిష్కరణ-తాటిపర్తి



యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచేరువు మండలం ముటుకుల గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్,మండల ప్రజాప్రతినిధులు ,వైసీపీ నాయకులు ఆవిష్కరించారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌దే హవా!

- మొదటి పేజీ తరువాయి
టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి, వైసీపీ, కాంగ్రెసల మధ్య త్రిముఖ పోరు ఉంటుందని ఈ సర్వే వెల్లడించింది. మొత్తం 25 సీట్లలో టీడీపీ కూటమి 20 సీట్లను తమ ఖాతాలో వేసుకుంటుందని, వైసీపీ కేవలం 5 స్థానాలకే పరిమితమవుతుందని పేర్కొంది. ఓట్ల పరంగా కూటమికి 45 శాతం, వైసీపీకి 42 శాతం, కాంగ్రెసకు 3 శాతం ఓట్లు లభిస్తాయని తెలియజేసింది.

## చంద్రబాబు పేరు చెబితే.. అక్కాచెల్లెమ్మలకు ఆయన చేసిన వంచన, దగా గుర్తొస్తాయి

- మొదటి పేజీ తరువాయి
ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకరికి విశ్వసనీయత, మరొకరికి విలువలు లేవు. ఇలాంటి వీళ్లు మూడు పార్టీలుగా.. కూటమిగా మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారని జగన్ అన్నారు. ఇది ముమ్మాటికీ మీ బిడ్డ మీదకు కాదు.. పేదవాడి భవిష్యత్తు మీదకు యుద్ధంగా వస్తున్నారని పేర్కొన్నారు.
2014లో ఇదే ముగ్గురు ఒక కూటమిగా మన ముందుకు వచ్చారని ఈ సందర్భంగా సీఎం జగన్ గుర్తు చేశారు. ఇదే పవన్ బీజేపీతో కలిసి ఇప్పుడు చెబుతున్నట్లే.. అప్పుడు మోసపూరిత హామీలు
ఇచ్చారన్నారు. వాగ్దానాలపై చంద్రబాబు సంతకం పెట్టి మరీ మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబు గత ఎన్నికల్లో ఒక్క మేనిఫెస్టో హామీ అయినా అమలు చేశారా? అని జగన్ ప్రశ్నించారు.

## టీఎస్‌ను టీజీగా మారుస్తున్నాం... నేటి నుంచి వెహికిల్స్ రిజిస్ట్రేషన్ టీజీ మీదనే

శాసన సభ ఆమోదంతో టీఎస్‌ను టీజీగా మారు స్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను, మనోభా వాలను అణచివేసిందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందరూ టీజీ అని రాసుకున్నామని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ అధికా రంలోకి వచ్చాక తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాసి టీఎస్ అని పెట్టార న్నారు.తమ ప్రభుత్వం వచ్చాక శాసనసభ తీర్మానం మేరకు తెలంగాణ ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగా టీఎస్‌ను టీజీగా మారుస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి కేంద్రానికి కూడా లేఖను పంపించామన్నారు. రేపటి నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వెహికిల్స్ అన్నీ టీజీ మీదనే అవుతాయన్నారు.

## అమరావతిలో యూ-1 జోన్ ఎత్తివేసిన ఏపీ ప్రభుత్వం

మరి కొన్ని రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏపీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఎలాంటి షరతులు లేకుండా అమరావతిలో యూ-1 జోన్ ఉపసంహరించుకుంది. యూ-1 జోన్ ఎత్తివేస్తున్నట్టు నేడు గెజిట్ విడుదల చేసింది. అమరావతి ప్రాంతంలోని 178 ఎకరాల భూమిని రాజధాని అవసరాల నిమిత్తం నాడు యూ-1 జోన్ గా ప్రకటించారు. యూ-1 జోన్ లో ఉన్న ఆస్తుల అమ్మకం, కొనుగోలు, ఆ భూముల రిజిస్ట్రేషన్లు నిషిద్ధం. తాము అధికారంలోకి వచ్చాక యూ-1 జోన్ ఎత్తివేస్తామని 2019 ఎన్నికల వేళ వైసీపీ హామీ ఇచ్చింది. యూ-1 జోన్ ఎత్తివేత కోసం రైతులు 140 రోజుల పాటు దీక్ష చేపట్టారు. ఇటీవలే జయహో బీసీ సభలోనూ టీడీపీ అధినేత చంద్రబాబు యూ-1 జోన్ అంశాన్ని ప్రస్తావించారు. అధికారంలోకి రాగానే యూ-1 జోన్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా ఇదే హామీ ఇచ్చారు. అయితే, ఈలోపే వైసీపీ సర్కారు యూ-1 జోన్ ను వెనక్కి తీసుకుంది.

## వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి

ఏపీలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డి వాలంటీర్ల విష యంలో జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల తో ముడిపడిన ఎలాంటి ప్రక్రియ లోనూ వాలంటీర్లు పాల్గొనరాదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నుంచి వాలంటీర్లను తక్షణమే తొలగించాలని సీఎస్ ఆదేశించారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ఈసీ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్టేనని అన్నారు. వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగానూ ఉండరాదని తేల్చి చెప్పారు. కాగా, రేపు ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచే కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో, సీఎస్ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏపీలో విపక్షాలు వాలంటీర్ల పాత్రపై ఎప్పటినుంచో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఏపీలో వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘానికి కూడా విజ్ఞప్తి చేశాయి.
అటు, వాలంటీర్ల విషయంలో సీఈసీ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదంటూ సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ ఫోరం ఏపీ హైకోర్టులో పిటిషన్
కూడా వేసింది. ఈ పిటిషన్ పై నిన్న విచారణ జరిగింది. ఎందుకు సీఈసీ ఆదేశాలను పాటించడంలేదని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. తగిన చర్యలు చేపట్టాలని ఏపీ సీఈవోను ఆదేశించింది. ఈ క్రమంలో, ఏపీ సీఎస్ నేడు వాలంటీర్ల విషయంలో ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

### భారత్ అమోఘం.. ఐరాస ప్రశంసల జల్లు

భారత్‌పై ఐక్యరాజ్యసమితి ప్రశంసల జల్లు కురిపించింది. సగటు ఆయుర్దాయం, తలసరి ఆదాయం విషయంలో అద్భుతమైన పురోగతిని సాధించిందంటూ మెచ్చుకుంది. ఈ మేరకు గురువారం వెలువడిన ఐరాస మానవాభివృద్ధి సూచీ (హెచ్‌డీఐ) భారత్‌ను కొనియాడింది. 2021లో 62.5 ఏళ్లుగా సగటు ఆయుర్దాయం మరుసటి ఏడాది 2022లో 67.7 ఏళ్లకు పెరగడం అమోఘమని రిపోర్ట్ వ్యాఖ్యానించింది.
ఇక తలసరి ఆదాయం విషయంలో చక్కటి పురోగతిని సాధించిందని, స్థూల జాతీయ ఆదాయం 12 నెలల వ్యవధిలోనే 6.3 శాతం వృద్ధి చెంది 6951 డాలర్లకు చేరిందని మెచ్చుకుంది. దేశంలో పాఠశాల విద్య కూడా పెరుగుతోందని పేర్కొంది. 0.644 స్కోరుతో 2023/24 మానవాభివృద్ధి సూచీలో 193 దేశాలకుగానూ ఇండియా 134వ స్థానంలో నిలిచిందని వెల్లడించింది. మధ్యస్థ స్థాయి మానవాభివృద్ధి కేటగిరిలో భారత్ నిలిచిందని తెలిపింది.
కాగా హెచ్‌డీఐ సూచీలో దేశాల ర్యాంకును నిర్ణయించేందుకు సగటు ఆయుర్దాయం, ఆరోగ్యకరమైన జీవితం, జీవన ప్రమాణాలు, విద్య అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. 1990లో భారత్ హెడ్‌డీఐ స్కోరు 0.434గా ఉండగా 2022 నాటికి 49 శాతం వృద్ధితో 0.64 స్కోరుకు చేరుకుంది.

## తలకు బలమైన గాయంతో ఆసుపత్రిలో మమతా బెనర్జీ...

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తలకు బలమైన గాయంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. నుదుట గాయమైన స్థితిలో ఉన్న మమతా బెనర్జీ ఆసుపత్రి బెడ్ పడుకొని ఉన్న ఫొటో సోషల్ మీడియాలో దర్శనమిస్తోంది. గాయం నుంచి రక్తం స్రవిస్తుండగా, మమతా అపస్మారక స్థితిలో ఉన్నట్టు ఆ ఫొటో చెబుతోంది. ఓ ప్రమాదంలో మమతా బెనర్జీ తీవ్రంగా గాయపడ్డారని, ఆమెను కోల్ కతాలోని ఎస్ఎస్ కేఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని టీఎంసీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. మా నాయకురాలి కోసం ప్రార్థించండి అంటూ టీఎంసీ తన ట్వీట్ లో పేర్కొంది. కోల్ కతా కాళీ ఘాట్ లోని తన నివాసంలో మమతా బెనర్జీ జారిపడినట్టు తెలుస్తోంది. దాంతో నుదుటిపై లోతైన గాయం అయినట్టు సమాచారం.

## రుణాలివ్వడం సామాజిక బాధ్యతగా గర్తించాలి

:వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలను బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలని... రుణాలివ్వడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లో ఓ హోటల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు, నిరుద్యోగులకు రుణాల ఇచ్చే విషయంలో బ్యాంకర్లు ఆస్తులను తప్పనిసరిగా తాకట్టు పెట్టుకోవడం సరైంది కాదన్నారు. వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపులో వన్ టైం సెటిల్మెంట్ చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. వచ్చే అయిదేళ్లలో డ్వాక్రా సంఘాల మహిళలకు లక్ష కోట్ల రుణాలు ఇస్తామన్నారు. మహిళలకు ఇచ్చే వడ్డీలేని రుణాల డబ్బులను బ్యాంకర్లకు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని... కాబట్టి బ్యాంకర్లు వ్యాపారాలను ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని రకాల వనరులు
అందుబాటులో ఉన్నాయని... ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి....

- భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ ముందు కార్మికుల ధర్నా.
- సూపరిన్టెండెంట్ రామకృష్ణ కు వినతి.
- బకాయి వేతనాలు చెల్లించకుంటే ఈనెల 17 నుండి నిరవధిక సమ్మె చేస్తాం... సిఐటియు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు చెల్లించ వలసిన ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ హాస్పిటల్ కాంట్రాక్ట్ శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ ల్యాబ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి సూపరిండెంటెంట్ డాక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. రెండు రోజుల్లో వేతనాలు చెల్లించడానికి ప్రయత్నిస్తామని డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం బి నర్సారెడ్డి, గడ్డం స్వామి లు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, ల్యాబ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో బకాయి వేతనాలు చెల్లించకుంటే ఈ నెల 17 నుండి అన్ని రకాల పనులు నిలిపివేసి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని అన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు చెల్లిస్తామని చెబుతోందని కానీ కాంట్రాక్ట్ కార్మికులకు ఏడు నెలలుగా జీతాలు రాకపోతే ఎందుకు జీతాలు చెల్లించడం లేదని ప్రశ్నించారు. వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ పెడతామని చెబుతున్న ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికుల జీతాల విషయంలో ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం రూ: 21000/- చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ రమా, కృష్ణ, కుమారి, రమణ, మమత, వరలక్ష్మి, పెద్ద రమణ, సెక్యూరిటీ గార్డ్స్ నాగరాజు, నరేంద్ర పేషంట్ కేర్ సుల్తాన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.ఖ

# ప్రపంచ పీడిత ప్రజల విముక్తి సిద్ధాంత కర్త కా కారల్ మార్క్స్

- సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ




**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 14:**శ్రమకు తగ్గ ఫలితం చెల్లించకుండానే అదనపు విలువలను కొల్లగొట్టడం ద్వారా పెట్టుబడి ఎలా లాభపడుతుందో కారల్ మార్క్ బట్టుబయలు చేశారనీ, వర్గ పోరాట సిద్ధాంతాన్ని స్వీకరించి కార్మిక వర్గం సోషలిజాన్ని సాధించుకోడానికి నిర్వహించాల్సిన చారిత్రక పాత్రను కారల్ మార్క్స్ వివరించారని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉద్భవించిన గొప్ప ఆలోచనా పరులలో ప్రముఖులుగా కార్ల్ మార్క్స్ ని నేటికీ పరితపిస్తూనే ఉన్నారనీ,మార్క్స్ రచనలు ఆయన కాలానికే పరిమితమైనవి కాదనీ, ఇప్పటికీ అవి గొప్ప ఆసక్తిని,చర్చను లేవనెత్తేవిగా ఉన్నాయి.008 లో బ్యాంక్లు, స్టాక్ మార్కెట్లు ప్రపంచ వ్యాపితంగా కుప్పకూలిపోయి,ప్రపంచ ఆర్థిక సంక్షోభం తలెత్తిన సందర్భంలో రుజువైంది. మార్క్సిస్టు సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంథాన్ని చదివి సంక్షోభ కారణాలను నాడు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది.పెట్టుబడిదారి విధానం నిరంతరం అస్థిరతను ఎదుర్కుంటుందని మార్క్స్ చేసిన సూత్రీకరణ రుజువు చేయబడింది.మార్క్సిజానికి కాలం చెల్లిందని, వర్గ పోరాటాల శకం ముగిసిందనే వారికి ప్రపంచంలో సంభవిస్తున్న అనేక పరిణామాలు చేదు నిజాలు తెలియజేస్తున్నాయి.ప్రపంచంలో అణిచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞాన శాస్త్రం. అది ఆర్థికంగా సామాజికంగా అణిచివేతకు, దోపిడికీ గురిచేయబడుతున్న సమూహాల కార్యచరణకు మార్గదర్శి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఐ.ఎఫ్.టీ.యూ. జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ ,ఇక్కిరి కుమార్,తమ్మడి అంజయ్య, కుర్రి మార్కొండయ్య, గోపాల్ రెడ్డి,తమ్మడి రమేష్,కడకంచి స్వామి,చిరబోయిన కొమురయ్య, పొనగాని అరుణ్,రాచకొండ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు.....

- మున్నూరు కాపు అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్




**సి కే న్యూస్ :**స్థానిక మున్నూరు కాపు సంఘం భవనం యందు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు మన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,మంత్రి వర్గానికి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గురువారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశమై ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలుగల ఆంజనేయులు,ఎలగల స్వామి,మన్నె సంతోష్,ఎలుగల వెంకటేష్, పత్తి రాములు,తోట బాలరాజు,పడాల రాంబాబు,పంతం కృష్ణ,సోమిశెట్టి చిన్న,ఎలుగల పాపయ్య,గాండ్ల రమేష్,జంగిడి యాదగిరి,మణికొండ సత్యనారాయణ,మణికొండ బాలరాజు,ఎలగల జగన్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.....




**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 14:**మంగళవారం జరిగిన మన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించడం పట్ల మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ. సందర్బంగా స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్ పట్టణ అధ్యక్షుడు ఐత వెంకటేష్ జిల్లా నాయకులు సముద్రాల సత్యం గంప కృష్ణ గంద అంజయ్య గార్లపాటి శ్రీనివాస్ మంచాల మల్లేశం సముద్రాల రవి తదితరులు పాల్గొన్నారు..

# సకల సదుపాయాలతో షాపింగ్ నిర్మాణాలు చేపట్టాలి.



- ప్రతి వ్యాపారికి న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుంది.
- త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అందించాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన షాపింగ్ కాంప్లెక్ నిర్మాణాలు శంకుస్థాపన.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**లక్ష్మీదేవిపల్లి : సకల సదుపాయాలతో వ్యాపారా యోగ్య%శీ%గా షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణాలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.184.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న 21 షాపుల నిర్మాణానికి గురువారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తాత్కాలిక షెడ్డుల్లో వ్యాపారాలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో పక్కా నిర్మాణాలకు రూ.184.00లక్షలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామని త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అప్పగించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఇక్కడ సుదీర్ఘకాలంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు న్యాయం జరిగేలా కేటాయింపు జరుగుతుందని, ఈ విషయంలో వ్యాపారులు అపోహపడొద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేతున్నానని, అనతికాలంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెం ను తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, గెద్దాడు నగేష్, ఎంపీటీసీ నునావత గోవింద్, స్థానికులు తూము చౌదరి, పూనెం శ్రీనివాస్, పెద్దబాబు, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, హేమంత్, తాటి బాలకృష్ణ, తేజావత్ బద్రు, హమాలీ కార్మికులు వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా.

- ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక.
- అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- మండలంలో రూ.118.5లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 14,**సుజాతనగర్ : ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చి దిద్దుతానని, అందుకు అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశిరావు అన్నారు. మండలంలోని సుజాతనగర్, నిమ్మలగూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, నాయకులగూడెం, రాఘవా పురం, దేగలమడుగు, సీతంపేట బంజర తదితర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రూ. 118.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడాతూ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖల మంత్రులకు, అధికారులకు నివేదిక అందించామని తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తే ఉపేక్షించేది లేదని, పదికాలాలపాటు నీలినించివుండేలా నిర్మాణాలు జరగాలన్నారు. పనుల నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాల్సిన భాద్యత అధికారులదే కాదని ప్రజలు సైతం దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తాసిల్దార్ జి శిరీష, ఎంపిడివో వెంకటలక్ష్మి, డిఈ సత్యనారాయణ, ఆర్ఐ టి.బాబు, సర్పంచ్ బండి రమేష్, ఏఈ మల్లికార్జున్, ఎంపీఓ ఖాన్, ఏఈ శివలాల్, ఎంపీటీసీ భూక్యా పద్మావతి, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, స్థానికులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు రావు, మదన్ సింగ్ కృష్ణ, కొమారి కృష్ణ, వేల్పుల భాస్కర్, భూక్యా శ్రీను, భూక్య కృష్ణ, భూక్యా రమేష్, శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఖ

# మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటన చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు



**సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చి 14 :**చేగుంట మండల్ చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత . మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల మున్నూరు కాపుల కల సహకారం అయినందుకు కార్పొరేషన్ ప్రకటన చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారికి "దుబ్బాకటైగర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి" చేగుంట అన్ని గ్రామాల మున్నూరు కాపులు కార్పొరేషన్ ఏర్పడినందుకు మున్నూరు కాపులు కుల సోదరులకు అందరికీ మున్నూరు కాపులా తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్న చందాయిపేట. మున్నూరు కాపు ముద్దుబిడ్డ బుడ్డ స్వర్ణలత-భాగ్యరాజ్. తాజామాజీ గ్రామసర్పంచ్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు

# బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులని సన్మానించిన సిటీ స్టైల్ జిమ్ కోచ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 14,** ఈ నెల 9, 10, 11 తేదీలలో హైదరాబాదులో చందానగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకట కృష్ణాజీ ( సుధా జ్యువెలర్స్ అధినేత ), గాలి రామ్మోహన్రావు, ఇద్దరు బంగారు పథకాలు సాధించగా బుధవారం సిటీ స్టైల్ జిమ్ లో వారిని జిమ్ సభ్యుల సమక్షంలో జిమ్ కోచ్ జివి రామిరెడ్డి సాలువాతో ఇద్దరిని ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సన్మాన గ్రహీతల మాట్లాడుతూ, కోచ్ జివి రామిరెడ్డి కృషి వల్లనే మేము ఈ విజయం సాధించ గలిగామని తెలిపారు. అంతే కాకుండా కోచ్ సహాయ సహకారాలతో ఖచ్చితంగా ఇంటర్నేషనల్ పోటీలలో కూడా రాణించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలతో పాటు, సంతోష్, రాజేష్, నవీన్, రాము, విజయ్, శంకర్, పవన్ కుమార్, అజయ్, వినయ్, ఉదయ్ కిరణ్, రాజా, నరేందర్ రెడ్డి, శివారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కార్యకర్తలకు అండగా ఉంటా మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు



**సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 14** చేగుంట మండల్ పోలంపల్లి గ్రామానికి చెందిన ర్యాపాకుల సతీష్ గౌడ్. బిజెపి పార్టీ చేగుంట మండల్ సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేశారు గురువారం 14-03-2024 నాడు వారి విగ్రహవిష్కరణలో ముఖ్య అతిథిగా మాజీ దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి వారికి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గంలో మరియు మెదక్ జిల్లాలో బిజెపి పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని వారు చెప్పారు మరొకసారి వారిని జ్ఞాపకం చేసుకొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో .పొలం పల్లి బిజెపి గ్రామ కమిటీ మరియు చేగుంట మండల్ కమిటీ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

# ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం సి కె న్యూస్:**ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం (%ూూ=%) శాంతి నగర్ జూనియర్ కాలేజీ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహారీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.ఖ

## భద్రాచలంలో వరల్డ్ కిడ్నీ డే.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 14,**వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా భద్రాచలం గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి లో బుధవారం ఆర్ఎంఓ డా. రాజశేఖర్, డా. గీత పావని ఆధ్వర్యంలో డిసిడిసి డైలాసిస్ విభాగంలో వేడుకలు జరుపుకున్నారు. ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా డైలాసిస్ రోగులు ఉండాలని, క్రమం తప్పకుండా డైలాసిస్ చేయించుకోవాలని అన్నారు.

## రఘునాథపురం లో రేవంత్ రెడ్డికి, బీర్ల కి పాలాభిషేకం చేసిన పద్మశాలి సంఘం.



**సి కే న్యూస్ రాజాపేట, (మహమ్మద్ జహంగీర్) మార్చి 14**
పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుచేసిన
లిబితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల చిత్ర పటాలకు గురువారం పద్మశాలి సంఘం భవనంలో పాలాభిషేకం చేసారు. పద్మశాలి కుల బంధువులు. ప్రత్యేకంగా పద్మశాలిల కు ఎనలేనిగుర్తింపు ఇచ్చినటువంటి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీ ఈ సందర్భంగా రఘునాథపురం పద్మాశాలి కుల బంధువులు ప్రత్యేకమైన దన్యవాదాలు తెలిపారు.

## దుప్పి ప్రాణాలు తీసిన వీధి కుక్కలు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ .**సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ లో గురువారం వీధి కుక్కలు చుక్కల దుప్పి మీధ దాడి చేసి తీవ్రంగా గాయపరచాయి ప్రాణాలను పొట్టన పెట్టుకున్నాయి . అటవీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని దుప్పికి చికిత్స అందించారు. గాయాలు బలంగా ఉండడం వల్ల దుప్పి
అక్కడికక్కడే మరణించింది.
దీనికీ అటవీ అధికారుల నిర్లక్ష్యం కారణం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే, అటవీ అధికారులు స్పందించి, ఈ సంఘటనకు అసలు కారణం సింగరేణి నుండి వస్తున్న మట్టిని గుట్టలుగా పేర్చడం వల్ల, కుక్కలు ఆ గుట్టల మీద నుండి పార్క్ లోనికి ప్రవేశించి వణ్యప్రాణులను గాయపరుస్తున్నాయనీ, గతంలో చాలా సార్లు సింగరేణి అధికారులకు గుట్టల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది అని, కానీ సింగరేణి అధికారులు నిర్లక్ష్యం చేసారు. అందువల్లే ఈ సంఘటన జరిగింది అని, అటవీ అధికారులు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా సింగరేణి అధికారులు వెంటనే మేల్కొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అక్షర శిల్పికి ఆత్మీయ సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** అక్షరమే ఆయుధంగా భవిష్యత్తు తరాలను పరిచయం చేసిన విద్యావేత్త అయిన బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతకు ఘనమైన ఆత్మీయ సన్మానం సారపాక బ్రిలియంట్ ప్రాంగణంలో అతిరథ మహారథులు సమక్షంలో ఘనంగా జరిగింది.
ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా (ఎస్ ఆర్ ఎఫ్ ) శ్రీ రామానుజన్ ఫౌండేషన్ వారు ప్రయివేట్ పాఠశాలలు కరస్పాండెంట్ లపాఠశాలల నడిపించే తీరు , విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసి విధానం , అత్యున్నత ప్రమాణాలు సేకరించి అందులో ఉత్తమంగా ఉన్నటువంటి మన బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎన్నుకోవడం తదుపరి బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బి ఎన్ ఆర్ కి రాష్ట్ర ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు వరించడం జిల్లాకి,ఈ ప్రాంతానికి శుభసూచకంగా ఈ అవార్డ్ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం ,ఈ మధ్య కాలంలో బ్రిలియంట్ విద్యార్థులు ఒలంపియాడ్ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు వారి మార్గనిర్దేశకులుకు (బి ఎన్ ఆర్) ఘనంగా అభినందన సభను ఏర్పాటుచేసి ఘనంగా అతిధులు సన్మానించారు.
ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్,ఐటీసీ యూనియన్ టి ఎన్ టి యూ సి అధ్యక్షుడు కనక మేడల హరిప్రసాద్,బి ఎమ్ ఎస్ నేత వెంకటేశ్వర్లు, సి పి ఐ నేత మువ్వ వెంకటేశ్వర్లు (లడ్డ),విష్ణు మూర్తి,వై.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అతిరథ మహారథులు విద్యార్థులు తమ అనుభవాలను నెమరు వేసుకుంటు... పాఠశాల మొదలు ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ తో కూడిన విద్యా ప్రమానాలు ,ఒక విద్యార్థి కి కావాల్సిన అత్యున్నతమైన మార్గాలు ఎన్నుకోవడం, విశేష అనుభవం కలిగిన బృందాన్ని ఎన్నుకొని కఠోర శ్రమని నమ్మిన సిద్ధాంతం ఈరోజు రాష్ట్రంలోనే మకుటం లేని మహారాజుని చేసింది అని అతిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లితండ్రులు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కూలి డబ్బులు చెల్లించకుంటే మండల కార్యాలయాలు ముట్టడిస్తాం .

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ .




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**ఉపాధి హామీ కూలీలు గత రెండు నెలలుగా పని చేస్తున్న కూలీలకు కూలి డబ్బులు రావడం లేదని వెంటనే కూలీలకు డబ్బులు చెల్లించకుంటే మండల కార్యాలయాలు ముట్టడిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ హెచ్చరించారు .
సత్తుపల్లి మండలం వేంసూరు మండలంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకోవడానికి సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ వెళ్లిన కూలీలకు డబ్బులు రాలేదని లబోదిబోమంటున్నారని అధికారులు మాత్రం సోద్యం చూస్తున్నారని విమర్శించారు .
ధరల మీద ధరల పెరిగి పేదలు ఇబ్బంది పడుతుంటే మోడీ మాత్రం రామనామం చేస్తున్నాడని విమర్శించారు ఉపాధి హామీ కూలీలకు 3 లక్షల కోట్ల రావాల్సి ఉండగా బడ్జెట్లో కేవలం 80 వేల కోట్లు కేటాయించి నయవంచకు నరేంద్ర మోడీ కూలీలను కూడా మోసం చేశారని విమర్శించారు .
కూలీలకు రోజు కూలి 700 ఇవ్వాలని పని ప్రదేశాల్లో కనీ సౌకర్యాలు కల్పించాలని ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని పలుకు పారా తట్టలకు డబ్బులు ఇవ్వాలని వేసవి అలవెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12000 ఇచ్చే స్కీంని వెంటనే ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామలక్ష్మి మహిళా సమాఖ్య డివిజన్ కమిటీ సభ్యులు షేక్ రంజాన్ బి రైతు సంఘం నాయకులు రావి నారాయణరావు హమీద్ అజయ్ అన్సర్ నాగరత్నం వెంకటేశ్వరరావు కుమారి తుంగ నాగేశ్వరరావు తుంగ శ్రీను తాళ్ల వెంకటేశ్వరరావు సాది వెంకటేశ్వరరావు చల్లగొండ సీతామహాలక్ష్మి రాంబాబు లక్ష్మీనరసింహారావు సత్యనారాయణ వెంకటేశ్వర ప్రసాదు ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఈ డబ్ల్యూ ఏ ఏ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బట్టిగూడెం, ఉర్లదోసపాడు మరియు నకిరిపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఎదుళ్ళ చెరువు వలస ఆదివాసీ గ్రామాల కు "గూంజ్ సంస్థ సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ (ఎస్ ఈ డబ్ల్యూ ఏ ఏ) ఆధ్వర్యంలో ఒక కుటుంబాని కి అవసరమయిన బట్టలు కలిగిన బ్యాగు లను మూడు గ్రామాలలోని 100 కుటుంబాల కు 100 బ్యాగులను సరఫరా చేసినారు. శ్రమైఖ్య సౌందర్యం కార్యక్రమంలో భాగంగా సేవా సంస్థ డైరెక్టర్ కృష్ణారావు, గూంజ్ సంస్థ సభ్యులు తిరుపతిరావు, పరివర్తన సేవా సమితి అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కామిరెడ్డి నాగిరెడ్డి ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో పిల్లల చదువు కొరకు అంగన్వాడీ సెల్టర్ లు , కమ్యూనిటీ హాల్ లు స్వంతంగా ఏర్పాటు చేసుకున్నందుకు శ్రమకు తగ్గ ఫలితం (శ్రమైఖ్య సౌందర్యం) లో భాగంగా ఈ బట్టలను ఇస్తున్నట్లు తెలిపారు. సుమారు 3 వేల రూపాయల విలువ గల ఈ బ్యాగు లో చొక్కాలు, ప్యాంట్లు, టీ సర్టులు, చీరెలు, జాకెట్లు, టవల్ లు, పంజాబీ డ్రస్సులు, క్లాత్ బ్యాగ్స్, చిన్న పిల్లల డ్రస్సులు వున్నాయి అన్నారు. వలస ఆదివాసీల జీవన విధానాలు మెరుగు పడాలని వారు కోరారు. అటవీ ఉత్పత్తులను వినియోగించు కుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కోఆర్డినేటర్లు నల్లమోతు సురేష్, హరిబాబు వాలంటీర్లు పద్ధం రాజు, రమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# 1వ తరగతి ప్రవేశం కొరకు లక్కీ డీప్ ద్వారా బాలబాలికలను ఎంపిక.

- డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుపేద గిరిజన విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్ హైదరాబాదు నందు ఇంగ్లీష్ మీడియంలో ఒకటవ తరగతి ప్రవేశం డే స్కాలర్ గా కల్పించుటకు లక్కీ డీప్ ద్వారా బాలబాలికలను ఎంపిక చేయడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు.
గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు 2024 - 25 విద్యా సంవత్సరం నకు గాను గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆరుగురు(06) గిరిజన విద్యార్థులు కోయ -03, లంబాడ -02, మిగిలిన గిరిజన కులాల వారికి -01, (ఇందులో బాలురకు -03 %ఴ% బాలికలకు -03) లక్కీ డీప్ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాటులకు తా తావు లేకుండా పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. కోయా తెగకు చెందిన బాలురు ఒకటి, బాలికలు ముగ్గురు, లంబాడకు చెందిన బాలురు రెండు, బాలికలు ఐదుగురు, దరఖాస్తులు చేసుకున్నారని, ఇతర కులాల వారు ఒక సీటుకు దరఖాస్తులు ఏమి రాలేదని, తల్లిదండ్రులు బాలబాలికల సమక్షంలో పిల్లల చేత లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేసామని ఇందులో లంబాడా తెగకు చెందిన బాలికలు బీహాన్ బాల, భూక్య అనన్య, నోకియా శిరీష అలాగే కోయ తెగకు చెందిన పాయం తానుశ్రీ తేజ, తోలే హర్షిత్, ఎంపిక అయ్యారని ఆమె అన్నారు. ఎంపికైన బాల బాలికలు సరియైన సర్టిఫికెట్లు, ద్రవపత్రాలు సమర్పించని యెడల వారి యొక్క ఎంపికను తిరస్కరించి, వెయిటింగ్ లో ఉన్నవారికి సీట్లు కేటాయిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఈఓ సమ్మయ్య, ఏ సి ఎం ఓ రమణయ్య, కమిటీ సభ్యులు సుభద్ర హెచ్ఎం, వీరమ్మ హెచ్ఎం, రామారావు హెచ్ఎం, నాగేందర్ హెచ్ఎం, పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఎన్ ఎస్ టి ఎస్ ఈ (నేషనల్ లెవెల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎక్జమినేషన్) లో శ్రీ విద్య విద్యార్థులు ర్యాంకుల మోత మోగించారు. 2023-24 లో శ్రీ విద్య స్కూల్ కు చెందిన కే. ఆధ్య 95వ ర్యాంక్, ఎస్. సాయి అమూల్య 95వ ర్యాంక్, పి. తణ్మయి 484ర్యాంక్, టి. హేమ సాత్విక 484 ర్యాంక్, ఏ. దేదీప్యా 484 ర్యాంక్ లు సాధించారు. శ్రీ విద్య స్కూల్ చరిత్ర లో ఇది 6వ సారి. స్కూల్ చైర్మన్ ఎల్ ఎన్ చౌదరి , సీఈఓ చైతన్య కృష్ణ , ప్రిన్సిపాల్ బి. గోపాల్ , వైస్ ప్రిన్సిపాల్ జి రమ్య శ్రీ, డీన్ కే. రాజేష్ , ఏ ఓ రాంబాబు అభినందనలు తెలియజేస్తూ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. పాఠశాల యాజమాన్యం వారి తల్లితండ్రులు అభినందించారు.

## పల్లెలన్నీ కల్పవృక్ష నారసింహుని వైపే ....

- ముడుపులు కట్టి పూజలు చేసి పరవశించి పోతున్న భక్తులు .......
- కోరిన కోర్కెలు తీరుస్తున్న భగవంతుడు...కల్పవృక్ష నారసింహుడు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,**
భద్రాద్రి దివ్య క్షేత్రం లో ఎన్నో లీలలు చూపుతూ పిలిస్తే పలికే భగవంతుడుగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహుని సన్నిధి ప్రతి నిత్యం భక్తుల రాకతో రద్దీగా ఉంటుంది. ఇక్కడ కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహ స్వామికి ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరడం తో ప్రతి నిత్యం జన ప్రవాహం లా ఉంటున్నది. ఈ క్షేత్రంలో విద్య, ఉద్యోగం,వివాహం కుటుంబ సమస్యలు కొరకు ముడుపులు కట్టడానికి ఎంతో మంది భక్తులు ప్రతి నిత్యం ఇక్కడకి వస్తుంటారు. అనతి కాలంలోనే కోరిన కోర్కెలు తీరడంతో ప్రతి నిత్యం ఇసుకేస్తే రాలని విధంగా భక్తులు రావడం జరుగుతున్నది. అందులో భాగంగానే
ఈరోజు విశేషమైన పాల్గుణ శుద్ధ పంచమిని పురస్కరించుకొని కల్పవృక్ష నారసింహునికి వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఆడబిడ్డలు స్వామి వారికి పాల పొంగలి (బోనాలు )సమర్పించారు .ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని గురువారం స్వామి వారికి ఇష్టమైన పాలపొంగలిని మట్టి కుండల్లో వండి నివేదన చేయడం జరిగినదని ఎంతో మంది ఆడబిడ్డలు కల్పవృక్ష నారసింహస్వామికి పాలపొంగలి చేసి భక్తి శ్రద్దలతో పూజలు చేయడం జరిగినదని అన్నారు.అనేక మంది భక్తులకు పూనకాలు రావడంతో సాలగ్రామ ఆశ్రమం ప్రాంగణమంతా దైవత్వం తో నారసింహని నామ స్మరణతో మారుమ్రోగిపోయింది.భక్తులు నమో కల్పవృక్ష నారసింహ అంటూ ఆర్తితో తలుస్తూ పిలుస్తూ స్వామి వారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవితకు విద్యార్థులే పట్టుగొమ్మలు.

- 185 మంది పది విద్యార్థులకు జామెంటరి కిట్లు, పాడ్ ల పంపిణీ.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** దేశ భవితకు విద్యార్థులే పట్టుగొమ్మలు అని నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె నరసింహారెడ్డి, తోట కిరణ్ లు అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు దృష్ట్యా గురువారం పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జామెంటరి కిట్లు, పరీక్ష పాడ్ లను విద్యార్దులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు కార్యక్రమ నిర్వహణకు అవసరమైన రూ. 8 వేలు ఖర్చును కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన నున్న నరేష్ – లావణ్య దంపతులు వారి పిల్లలు తక్షిత్ రామ్, చరణ్ శ్రీ ల పుట్టిన రోజు సందర్భంగా నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ కు వితరణగా అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా స్థిరపడి కూడా నున్న నరేష్ – లావణ్య దంపతులు నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాల ప్రేరణతో వారు కూడా సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దృష్ట్యా తమ సంస్థ ద్వారా ఇప్పటికే అనేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నున్న నరేష్ – లావణ్య దంపతులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్.ఎం లు నీరుడు నాగేశ్వర రావు, పూరెటి యాకోబు, సంస్థ డైరెక్టర్ లు మాదిరాజు పుల్లారావు, గుడిపుడి సుధీర్, గాదె నాగు, బొల్లిపోగు సురేష్, మైలమాల ఏసయ్య, పాలకొల్లు శ్రీనివాసరావు, ముస్తఫా, రాగం శ్రీను, దాది సందీప్, రాజ, చల్లారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక స్పృహను పెంపొందించు కోవాలి.

- జర్నలిజం అవగాహన సదస్సులో సీనియర్ జర్నలిస్ట్ తోటమళ్ళ -బాలయోగి




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి14,** భద్రాచలంలో ఉన్నత విద్య చదువుతున్న డిగ్రీ విద్యార్థులు సామాజిక స్పృహని కలిగి ఉండాలని ప్రముఖ సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగి పిలుపునిచ్చారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జర్నలిజం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రజాస్వామ్య విజయవంతానికి మీడియా ఎంతో దోహదపడుతుందన్నారు. మీడియా లేని ప్రజాస్వామ్య వ్యవస్థ కర్ణుడు లేని భారతం వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. డిగ్రీ,పీజీ స్థాయిలో జర్నలిజం కోర్సులు ప్రవేశపెట్టడం అభినంద నీయమన్నారు. వీటి ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించారు. వార్త సేకరణ, ప్రజెంటేషన్ తదితర అంశాలపై ఆయన అన్నీ కోణాల్లో విశదీకరించారు. జర్నలిజం పై విద్యార్థుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి భద్రయ్య , తెలుగు డిపార్ట్మెంట్ అధ్యాపకులు రాంబాబు ,జాయ్ కిరణ్ ,వీరన్న,సుధాకర్,రమణ, తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఎమ్మార్వో టి శ్రీనివాస్... 55 మంది నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసారు...ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ ఐ నర్సింహరావు, మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, ఎండి నవాబ్, కార్మిక శాఖ అధ్యక్షులు చుక్క సుధాకర్, రహీం యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, నియోజకవర్గ బిఆర్ఎస్వి బషీర్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుండి కాపాడాలి.

- నిరుపేదలకు ఇచ్చిన ప్లాట్లను సర్వే చేసి కాపాడాలి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మూడు గ్రామాల శివారు మత్స్యగిరి లక్ష్మీనరసింహ గుట్ట ప్రక్కన ఉన్న గంగపురం. ఆరూరు వెంకటాపురం. గ్రామాల కు చెందిన సర్వే నెంబర్లు 10. 11.116. 409. మూడు సార్లు నెంబర్లకు సంబంధించిన ల్యాండ్ గత కొన్ని సంవత్సరాల క్రితం నిరుపేదలు ఇల్లు కట్టుకొనుటకు కేటాయించిన ఈ భూమి రెండు ఎకరాల 10 గుంటలు . ఈ భూమిపై కొందరు పెద్దమనుషుల అధికారుల అండదండలతో ఈ భూమిపై కన్ను వేసి 116 సర్వే నెంబరు బై నెంబర్ వేసి 409. మరియు 10. 11 లో ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అక్కడి కుటుంబాలు ఆందోళన చేపట్టినారు. అసలు ఫ్లాట్ యాజమానులు వచ్చి ఆందోళన చేస్తూ విలేకరుల సమావేశంలో. వాళ్ళు మాట్లాడుతూ. మాకు న్యాయ పరంగా ఇచ్చిన ప్రభుత్వ ప్లాట్లను అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని సర్వే చేయించి మాకు న్యాయం చేయాలని.మూడు గ్రామాల మధ్య ఉన్న ఈ సర్వే నెంబర్లను కట్టు దిట్టం చేయాలని.లేనిచో మేము ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఎండిఓ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహిస్తామని మాట్లాడినారు.

# సాధు శ్రీలేఖకు 54,641 రూపాయలను సత్తుపల్లి సిఐ చేతుల మీదుగా అందించిన యువ సేవ సమితి.

యువ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలకి తోడ్పాటిస్తున్న ప్రతి ఒక్కదాతకు సేవాసమితి తరపున ధన్యవాదాలు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** గురువారం యువసేవ సమితి ఆధ్వర్యంలో రోడ్డు యాక్సిడెంట్లో గాయపడిన సాదు శ్రీలేఖ కి 54,641 వాళ్ళ తండ్రి బిక్షమయ్య కి సత్తుపల్లి సిఐ చేతుల మీదగా అందించడం జరిగింది . ఈ సందర్భంగా సత్తుపల్లి సిఐ మాట్లాడుతూ సమాజంలో యువ సేవా సమితి చేస్తున్న సహాయం ఎనలేనిదని, భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేయాలని, యువత మార్పుకు తోడ్పడే కార్యక్రమాల్లో మేము కూడా మీతో పాలుపంచుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా యువ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ గత నెలలో ఆర్కే ఫౌండేషన్ అధినేత రాధాకృష్ణకి 34,000 రూపాయలు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా అందించడం ఈ నెలలో సాదు శ్రీలేఖకి 54,641 రూపాయలు అందించడం.

సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి కారణం యువసేవ సమితిని ప్రోత్సహిస్తున్న దాతలు, దాతల కృషి వల్ల మాకు సాధ్యం కానీ కార్యక్రమాలు కూడా మేము చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు డైరెక్టర్ ప్రిన్స్ ఈదుల, షేక్ ఇమ్రాన్, ఇంచార్జ్ మల్లెల వెంకీ ,పూర్ణ కంటి శ్యామ్, పూల మధు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప

- ప్రపంచ గతిని మార్చిన తత్వవేత్త కారల్ మార్క్స్
- బి శివ వర్మ సిపిఎం మండల కార్యదర్శి



**సీ కే న్యూస్ ప్రతినిధి తరుణ్,కొల్లాపూర్:** ప్రజల మార్గదర్శి సమసమాజ నిర్మాణ సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ అని సిపిఎం మండల బి శివ వర్మ అన్నారు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 141 వర్ధంతిని కొల్లాపూర్ లో సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెట్టుబడి దారి శక్తులు కార్మికులను ఏ రకంగా దోచుకుంటుంది అని తెలిపిన నాయకుడు కారల్ మార్క్స్ అని ఆయన అన్నారు శ్రమ విలువ అదనపు శ్రమకు వచ్చే లాభాలతో పెట్టుబడుదారులు ఏ రకంగా అభివృద్ధి చెందుతారో తెలిపారని అన్నారు తన పెట్టుబడి గ్రంథంలో ఆర్థిక సంక్షోభాలు ఎలా ప్రారంభమవుతాయి వాటి పరిష్కారం మార్గాలు ఏంటి అని తెలిపాడని అన్నారు సమ సమాజ స్థాపనకై శ్రమించిన మహోన్నతుడు అని, ప్యారిస్లో కమ్యూనిజం పరిపాలన ఎలా ఉంటుందో రుచి చూపించిన నాయకుడని వారు అన్నారు దోపిడి వ్యవస్థ పోవాలి అంటే మార్క్స్ చూపిన మార్గమే సరైందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రాజు జె సురేందర్ బి రాజు భైరవ శివ చందు రాము తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను.

- ఎన్నారై పైల్ల వెంకటరెడ్డి శాలిని.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్నారైల పైల్ల వెంకటరెడ్డి షామిని యూఎస్ఏ వారి సౌజన్యంతో.

శ్రీ కట్ట మైసమ్మ.గుడిని సొంత నిధులతో నిర్మించినారు . పోచమ్మ గుడికి విరాళం ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు. .ఆంజనేయ స్వామి గుడిని సొంత నిధులతో నిర్మించినారు ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. గ్రామ పెద్దలు అందరూ కలిసి పైల్ల వెంకటరెడ్డి షామిని. ని. గ్రామ పెద్దలు పూలమాలవేసి శాలోత్తో సన్మానం చేసినారు. సుంకిశాల గ్రామంలో పోచమ్మ గుడి. కట్ట మైసమ్మ గుడి. మరియు ఆంజనేయస్వామి చుట్టూ ప్రహరీ గోడ సొంత నిధులతో నిర్మించినందుకు పైళ్ల వెంకటరెడ్డి షామినికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

పైళ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ సుంకి శాల గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని నేను సహాయ సహకారాలు అందిస్తానని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ు INTSO లో విద్యార్థుల ప్రతిభ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో తమ ప్రతిభతో ఎన్నో బహుమతులు గెలుచుకోవడం జరిగింది. ఐదుగురు విద్యార్థులు టాబు, స్మార్ట్ వాచ్ లు, 41 కన్సోలేషన్ బహుమతులు, స్పెషల్ ప్రైజులు 6 గెలుచుకోవడం జరిగింది. %వాఖ% హయ్యుబ్ ఫస్ట్ ప్రైజ్ విజేత లెనోవా టాబ్ గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ గెలుచుకున్నాడు. ముగ్గురు విద్యార్థులు 3 హ్యాండ్ వాచ్ లు, గోల్డ్ మెడల్స్ , సర్టిఫికెట్స్, ఒకరు రెడ్ బోల్ బ్యాక్ బ్యాగ్ ను గెలుచుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఈ టాలెంట్ పరీక్షలు ఉపయోగపడతాయని చెప్పడం జరిగింది. శ్రీ చైతన్య కరికులంతో విద్యార్థులు ఎన్నో బహుమతులు గెలవడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత, 25 . సి ఇన్చార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.?

# ముద్దపురంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వైభవ వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో ఈరోజు 22వ కళ్యాణ వార్షికోత్సవం గుడి చైర్మన్ సామ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ వేదమంత్రాలు ద్వారా అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి ఎంపిటిసి సామరామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.

గత 22 సంవత్సరాల నుండి ఈ కళ్యాణ వార్షికోత్సవ వేడుకలు మా గ్రామం పెద్దల ద్వారా గ్రామ ప్రజల సహకారంతో వైభవంగా నిర్వహించుకుంటునమని అందరం కలిసికట్టుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కళ్యాణ మహోత్సవానికి అన్నదాన కార్యక్రమం ఎన్నారై జక్క రామ్ రెడ్డి రమాదేవి కుటుంబ సభ్యులు నిర్వహించినారు. వచ్చిన భక్తులకు పులిహోర ప్రసాదం కొడితల అశోకు గుప్త అలివేలు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు. వీరికి వచ్చిన భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## 15 ఇసుక లారీలను పట్టుకున్న పోలీసులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చ్ 14,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం తూరుబాక ఇసుక ర్యాంపు నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్ తరలిస్తున్న 15 ఇసుక లారీలను ఎటపాక పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. 15 లారీలకు రోడ్డు పర్మిట్ లేకపోవడం వల్ల పోలీసులు ఇసుక లారీలను పోలీస్ స్టేషన్ ఎదుట ఆపివేశారు తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది...

## ఓణీల అలంకరణ వేడుకకు హాజరైన నాయకులు



ఖమ్మం / తల్లాడ మార్చి 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్: తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బొంతు కేశవరాణి కుమార్తె నిత్యా ఓనీల అలంకరణ వేడుక గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు హాయిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎన్టీఆర్ యూత్ కమిటీ అధ్యక్షులు గుమ్మా హరి, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రపంచ గతిని మార్చిన తత్వవేత్త కారల్ మార్క్స్

- డి ఈశ్వర్ సిపిఎం జిల్లా నాయకులు.



సీ కే న్యూస్ ప్రతినిధి ,పెంట్లవెల్లి: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో మార్క్స్ 141 వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్చిన మహా గొప్ప మేధావి కారల్ మార్క్స్ అని ఆయన కొనియాడారు. శ్రమ ద్వారానే ఈ ప్రపంచంలో ఏదైనా ఉత్పత్తి అవుతుందని శ్రమను గుర్తించిన గొప్ప మహానుభావుడని ఆయన అన్నారు. సమాజంలో పెట్టుబడి దారి శక్తులు కార్మికులను ఏ రకంగా దోచుకుంటుంది అని తెలిపిన నాయకుడు కారల్ మార్క్స్ అని అన్నారు శ్రమ విలువ అదనపు శ్రమకు వచ్చే లాభాలతో పెట్టుబడుదారులు ఏ రకంగా అభివృద్ధి చెందుతారో తెలిపారని అన్నారు తన పెట్టుబడి గ్రంథంలో ఆర్థిక సంక్షోభాలు ఎలా ప్రారంభమవుతాయి వాటి పరిష్కారం మార్గాలు ఏంటి అని తెలిపాడని అన్నారు సమ సమాజ స్థాపనకై శ్రమించిన మహోన్నతుడు అని, ప్యారిస్లో కమ్యూనిజం పరిపాలన ఎలా ఉంటుందో రుచి చూపించిన నాయకుడని అన్నారు దోపిడి వ్యవస్థ పోవాలి అంటే మార్క్స్ చూపిన మార్గమే సరైందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు హనుమంతు, ఎల్ల గౌడు, తిమ్మ స్వామి, ఎల్ల స్వామి, గోపాల్, శంకరయ్య, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిశెట్టి ఈశ్వరమ్మ సేవలు మరువలేనివి

- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 14:తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు , ప్రముఖ సంఘ సేవకురాలు తమ్మిశెట్టి ఈశ్వరమ్మ సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గురువారం తమ్మిశెట్టి ఈశ్వరమ్మ మొదటి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈశ్వరమ్మ కుటుంబ ఉన్నతికి తోడ్పాటు నందిస్తూ సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శప్రాయురాలిగా నిలిచిందన్నారు. ఈశ్వరమ్మ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తమ్మిశెట్టి రాములును పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల శాలువ తో సత్కరించారు .ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి , హుజూర్నగర్ మండల పార్టీ అధ్యక్షులు కష్టాల కనక రత్నం బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వంశీ మేళ్లచెరువు మండల పార్టీ అధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు మేకల రామారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.

ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్. కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2, 3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌళిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు.

యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి, జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డిఎంఎఫ్టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌళిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎంబుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఏ.డి. మైన్స్ సంజయ్ కుమార్, పి.ఆర్. ఇ.ఇ. వెంకటరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే జూన్ 10 లోపు పాఠశాలల్లో మరమ్మత్తు పనులు,సదుపాయాలు పూర్తి చేయాలి....






- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 14:వచ్చే జూన్ 10 లోపు పాఠశాలల్లో మరమ్మత్తు పనులు, సదుపాయాలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు.గురువారం నాడు హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు, పాఠశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు.కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫార్మలు కుట్టే బాధ్యతను సైతం మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని తెలిపారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్యకు అప్పగించాలని అన్నారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్యకు, కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్యకు కేటాయించాల్సి ఉంటుందని,డి.ఎం.ఎఫ్.టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఉపాధి హామీ నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం- బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు..వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, రీజనల్ కో ఆర్డినేటర్ రజని, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- కక్షిదారులకు లోక్ అదాలత్ వరం
- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి14:ఈ నెల 16న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆవేశంలో చేసిన తప్పులకు, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగే కక్షిదారుల పాలిట లోక్ అదాలత్ వరం లాంటిదన్నారు. రాజి మార్గమే రాజ మార్గమని, రాజీతో కక్షిదారులు కుటుంబంతో సంతోషంగా జీవితాన్ని గడిపే అవకాశం వస్తుందన్నారు. ఇరు వర్గాలకు రాజీ కుదిర్చి, సత్వర పరిష్కారం లోక్ అదాలత్ తో సాధ్యమవుతుందన్నారు. కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశమన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి.

తల్లాడ నిర్వాహకురాలు వేము రజిత.



ఖమ్మం / తల్లాడ మార్చి 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ తల్లాడ పట్టణ పరిధిలోని నిర్వహించే ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ శిక్షణ నిర్వాహకురాలు వేము రజిత తెలిపారు. నిర్వాహకురాలు రజిత మాట్లాడుతూ సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈనెల 17వ తారీఖు ఆదివారం నుంచి నిర్వహించే ఈ ఉచిత శిక్షణను మహిళలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగటానికి ఎవరి సహాయ సహకారాలు లేకుండా తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని రజిత తెలిపారు. ఉచితంగా నిర్వహించే ఈ శిక్షణను అందరూ వినియోగించుకొని తమ జీవితాలకు భరోసా కల్పించుకోవాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

ఎస్సై ఎం ఆంజనేయులు



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 14 అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎం ఆంజనేయులు అన్నారు. చౌటపల్లి గ్రామానికి చెందిన గుండెపంగు సైదులు తండ్రి మోహన్ సాయంత్రం తన యొక్క ట్రాక్టర్ తో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచల రామాలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయండి.

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచల రామాలయ అభివృద్ధి ప్రణాళిక మరియు భూసేకరణ తదితర అంశాలపై దేవాదాయ, రెవెన్యూ, భూమి మరియు కొలతలు, గ్రామ పంచాయతీ మరియు ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భూసేకరణ కు భద్రాచల తాసిల్దార్, గ్రామ పంచాయతీ ఈవో, రామాలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మండల సర్వేయర్ తో కూడిన జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆలయ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణ కు సంబంధించిన ప్రణాళికలను మూడు రోజుల్లోగా నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వవలసిన అనుకూలమైన భూమిని గుర్తించ వలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసి సోమవారం నాడు నివేదికలు అందజేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు.

భద్రాచల రామాలయ భూములకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆలయ ఈవో రమాదేవిని మరియు భద్రాచలం ఆర్డిఓ దామోదర్ ను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, భూమి కొలతలు మరియు సర్వే ఏడి కుసుమ కుమారి, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, కలెక్టరేట్ భూ సేకరణ సీనియర్ సహాయకులు యాసిన్ పాషా మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలో పనిచేస్తూ గత సంవత్సరం అక్టోబర్ నెలలో మరణించిన ఏ ఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా 8,60,000/-ల రూపాయల నగదును చెక్కు రూపంలో అందజేశారు. ఈ నగదులో భద్రతా ఎక్స్గ్రేషియా రూ. 8,00,000/-, కార్పస్ ఫండ్ రూ. 50,000/- మరియు విడో ఫండ్ 10,000/- రూపాయలను చెక్కు రూపంలో వారి కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలియజేసారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ తరపున ఎలాంటి అవసరమున్నా వెంటనే తమని సంప్రదించాలని తెలియజేసారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ తమ ఆరోగ్యాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టల్ మెగా మార్ట్ ను ప్రారంభించిన ఆమంచి కృష్ణమోహన్



**సీకే న్యూస్ ఒంగోలు మండల ప్రతినిధి( రవికుమార్ )**
**14 మార్చి:** చీరాల లోనే అతి పెద్ద సూపర్ మార్కెట్ క్రిస్టల్ మెగా మార్ట్ ను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ గురువారం ప్రారంభంచినారు చీరాలలో మార్కెట్ సెంటర్ దగ్గర అతి పెద్ద సూపర్ మార్కెట్ క్రిస్టల్ మెగా మార్ట్ ను ప్రారంభంవలన చాలామంది కి ఇది మంచి అవకాశం అని అన్నారు పేద ప్రజలకు సరసమైనా ధరలకు ఇక్కడ క్వాలిటి సరుకులు అందుబాటులో ఉంటాయని అన్నారు
ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆమంచి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ నియోజకవర్గ సమావేశము నిర్వహించినదామచర్ల జనార్ధన్



**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )** ఈరోజు ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం నందు శ్రీ దామచర్ల జనార్ధన్ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే 17వ తారీఖున చిలకలూరిపేట మండలం బొప్పెడి వద్ద జరుగు ఎన్నికల విజయశంకారవాన్ని సభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగినది. ఒంగోలు నియోజకవర్గం నుండి 10వేల మందికి తగ్గకుండా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నా కాబట్టి దానికి తగ్గకుండా వెళ్ళాలి అని తెలియజేయడం జరిగినది. కావున మన ఒంగోలు నియోజకవర్గం నుండి ప్రతి ఒక్కరు కూడా తరిలిరావాలని ఈ సందర్భంగా సూచి%శీ%చారు. నియోజకవర్గం నుండి పది వేలు మంది తగ్గకుండా వచ్చేలా చూడాలని డివిజన్ అధ్యక్షులకి మరియు గ్రామ కమిటీ అధ్యక్షులకి సూచించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్,నియోజకవర్గ జన సమీకరణ పరిశీలుకులు మాజీ శాసనసభ్యులు బిమినేని చిట్టిబాబు, వినకొండ సుబ్రహ్మణ్యం,సంగా తిరపాతిరావు,మోరబోయిన గంగరాజు, బెజవాడ వెంకటేశ్వర్లు, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, టీవీ శ్రీరామమూర్తి, బండారు మదన్, మూలగ రమేష్,నియోజకవర్గ, నగర, మండల పార్టీ నాయుకులు, జనసేన నాయకులు,మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# రైతులంతా ఐక్యం కావాలి



**సీక్ న్యూస్ , మార్చి 14, జిల్లాప్రతినిధి( పెంచలయ్య)** రైతులంతా ఐక్యమై బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని జిల్లా రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. గురువారం ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి మద్దత్తు గా రైతు కూలీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి కందుకూరు రోడ్డు వరకు ప్రదర్శన తో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కె వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతు ఎమ్.ఎస్ ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు ప్రకారం ప్రకటించి చట్టం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు పంటల రుణాలను వెంటనే మాఫీ చేసి ఆత్మహత్యలనుంచి రైతాంగాన్ని కాపాడాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు కు నిధులు మంజూరు చేసి నిర్వాసితులకు పూర్తి పునరావాసం కలిపించి నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించి 200 రోజులు పెంచాలని వేతనం 600 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు రాము, పడిదపు రవికుమార్,ఆర్ మోహన్, కే నాంచార్లు, అంబటి కొండలరావు, ఎస్కే సుల్తాన్ భాష, షేక్ జాకీర్, బాలాజీ రెడ్డి,డి నాగేశ్వరరావు, కే బాలకోటయ్య,జీ ప్రసాద్,పులిగోర కృష్ణయ్య,చిమట శ్రీను, పర్రె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది..

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో జాతీయ ఉపాధి హామీ నిధుల ధ్వారా నిర్మాణం చేసి సిసి రోడ్లను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఆత్మకూరు మండలంలోని మోదుగుకుంట,కొరటికల్,పల్లెపహాడ్,పారుపల్లి,ఉప్పలపహాడ్, కప్రాయపల్లి,కూరెళ్ళ,పల్లెర్ల, లింగరాజుపల్లి,గ్రామాల్లో సీసీ రోడ్లు ప్రారంభించారు. అదేవిధంగా కొరిటికల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది ని ప్రారంభించారు,కూరెళ్ల గ్రామంలో పీర్లకొట్టం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రాజధాని ఏసీ బస్సును ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**సి.కే.న్యూస్ (మంథని ఇంచార్జ్ జ్యోతికుమార్ కన్నూరి) మార్చి 14:** పెద్దపల్లి జిల్లా మంథని ప్రయాణ ప్రాంగణంలో మంథని నుండి దిల్ సుక్ నగర్ వరకు నూతన రాజధాని ఏసీ బస్సును ఐటీ పరిశ్రమల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ మంథని మహాదేవపూర్ కాళేశ్వరం ప్రయాణ ప్రాంగణాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మూడు నెలల లోపే ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చామని నూతనంగా 1000 బస్సులను వివిధ డిపోలకు అందజేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా చేశామని 23 కోట్ల మహిళా మణులు డిసెంబర్



నుంచి నేటి వరకు బస్సులలో ప్రయాణించారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మంథని డిపో మేనేజర్, ఆర్టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, పోలీస్ సిబ్బంది మరియు నాయకులు పాల్గొనడం జరిగింది

# జిల్లా కలెక్టర్ చే చర్ల సేవకులకు గోదావరి వరద బాధితుల సహాయ సేవక్ అవార్డుల ప్రదానం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 14,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ ప్రియాంక అల, మాట్లాడుతూ 2022-23 గోదావరి వరదల్లో చిక్కుకున్న / నష్టపోయిన బాధితులకు, తమ బాధ్యతగా సేవలందించిన సివిలియన్స్ ను అభినందిస్తూ, వారందరికీ మెమెంటోలను అందించి, శాలువాలతో సత్కరించారు . ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ సేవలందించడం లో ముందుండాలని, ఒకరికొకరు సహాయపడడం అనేది ఓ మహత్కార్యం అని తెలిపారు.. ఈ సంధర్భంగా అవార్డులు పొందిన సేవకులకు , రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు , మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ కు గోదావరి వరద బాధితుల మరియు సహాయ సేవక్ అవార్డ్ వివిధ రంగాలకు చెందిన సుమారు ముప్పై మందికి ప్రధానం చేశారు, గోదావరి వరదల సమయంలో పలు పత్రికలు, ఛానెల్స్, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు , అందులో భాగంగా చర్ల మండల రిపోర్టర్ జి. లక్ష్మణ్ కుమార్ కు కలెక్టర్ ప్రియాంక అల చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు , వరద బాధితుల కష్టలను , ప్రభుత్వ అధికారులు చేసిన సేవా కార్యక్రమాలను , స్వచ్ఛంద సేవా సంస్థలు అందించిన సహాయక కార్యక్రమాలు వివిధ రంగాల కు చెందిన వారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల చేతుల మీదుగా గోదావరి వరద బాధితుల సహాయ సేవక్ అవార్డ్ అవార్డ్ అందుకోవడం పట్ల పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో చర్ల మండల రైతులు , వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవా సంస్థ లు , పత్రికా విలేకరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి:డా పీటర్ నాయక్ లకావత్



ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించిన డాక్టర్ పీటర్ నాయక్ లకావత్

**సి.కే.న్యూస్:** ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం గొర్రెలపాడు తండా పరిధిలోని
చాంప్లా తండా అంగన్వాడీ కేంద్రం లో ఈ నెల 9 నుంచి 23 వరకు జరుగు పోషణ పక్షం వేడుకలో బాగంగా ముఖ్య అతిధిగా డా పీటర్ నాయక్ లకావత్ పాల్గొని స్థానిక అంగన్వాడీ పరిధిలో గల మహిళలు పిల్లలకు ఆరోగ్య విషయంలో అవగాహన కలిపిస్తూ, మన పూర్వికులు సంప్రదాయ బద్ధంగా ఆకుకూరలు, జొన్నలు, ఉలువలు, మొక్క జొన్న, పప్పు కూరగాయలు అధికశాతం కూరగాయలు తిని దృడంగా ఉండేవాళ్ళన్నారు పిల్లలకు పాలు, గుడ్లు ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లలో అందిస్తున్న పౌష్టిక ఆహారమును గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

అంగన్వాడీ కేంద్రములో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవలసిన పోష్టిక ఆహారం గురించి కల్పించారు అనంతరం అంగన్వాడీ టీచర్ బానోతు కవిత మాట్లాడుతూ పోషణ పక్షం వేడుకల్లో భాగంగా ప్రతిఒక్క



గర్భిణీ స్త్రీలు ,బాలింతలు, చిన్న పిల్లలకు సంప్రదాయ పరంగా వస్తున్న చిరు ధాన్యాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అనారోగ్య భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటితో పాటు నేటి నుండి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని అంగన్వాడీ కేంద్రం,మరియు పెద్దల సలహాలు సూచనలు తప్పక పటిస్తామని పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డా పీటర్ నాయక్ లకావత్ పాటు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు బాణోత్ కవిత
తేజవత్ కిషన్, తేజవత్ వెంకటేష్, బానోతు శ్రీనివాస్ రావు, బానోతు రాజేష్ నాయక్, బానోతు వెంకట్రాం నాయక్, భూక్యా బిక్ష్యం,పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు. ట్రై సైకిల్ పంపిణి




**సి కె న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య ),14 మార్చి:** యర్రగొండపాలెంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీని యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం పంపిణీ చేసారు ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం అంబేద్కర్ భవన్ లో దివ్యా%శీ%గులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేయడం జరిగి జరిగింది యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు దివ్యాంగులు సైకిళ్ల ను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటితో అణగారిన వర్గాల ఇంటి కల నెరవేర బోతోంది





## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఉత్తమ్ ను చూస్తే రాయలసీమ గుర్తొస్తుంది

## స్పీకర్ గడ్డం ప్రసాద్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 14:**సూర్యాపేట జిల్లా హుజూర్ నియోజకవర్గ కేంద్రం రామస్వామి గట్టు వద్ద పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం శాసనసభాపతి గడ్డం ప్రసాద్ రెవిన్యూ హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగగానే అధికారులు స్వాగతం పలికారు అక్కడ నుండి రోడ్డు మార్గాన రామస్వామి గట్టు దగ్గర ఎర్పాటు చేసిన గృహనిర్మాణ నికి సంబంధించిన పైలాన్ ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం సభ వేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల క్రితం మంత్రిగా ఉన్న నేను రాష్ట్రంలోనే మోడల్ హౌసింగ్ కాలనీ మొదలు పెట్టడం జరిగిందని ఈ ల్యాండ్ 100 ఎకరాలు ఇది గుడికి సంబంధించిందని ఆరోజు ఎండోమెంట్ ల్యాండ్ హౌసింగ్ కు ఇవ్వడం రూల్స్ కూడా లేవని నేనే స్వయంగా హైకోర్టులో కేసు వేసి ప్రభుత్వ నుండి జస్టిస్ ఈశ్వర్ పర్మిషన్ తీసుకొని ఆ రోజే 100 ఎకరాల కు మార్కెట్ వ్యాల్యూ ప్రకారం గుడికి ఖరీదును చెల్లించామని అటు తర్వాత రెవెన్యూ వారు తీసుకొని హౌసింగ్ కు ఇవ్వడం జరిగిందని ఆనాడు ఇక్కడకు రావాలంటే చాలా ఇబ్బందులు పడే వారమని దానిని దృష్టిలో ఉంచుకొని హుజూర్నగర్ నుండి ఇక్కడ వరకు రోడ్లు కరెంటు మంచినీటి వసతి ఏర్పాటు చేశామని ఆ కళ నేటితో రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నెరవేరబోతుందని అన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ 10 సంవత్సరాలు ఎవరికి కట్టబెట్టామో మనకు తెలియంది కాదని గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అప్పటి పాలకులు ఎలా దోచుకున్నారో అందరికీ తెలుసు అని మార్పు కావాలి ఇందిరమ్మ రాజ్యం రావాలని మన అందరి కష్ట ఫలితం ఈనాడు మనమందరం సంతోషంగా నూతన ప్రభుత్వంలో ఉంటున్నామని ఈ పదవులు మీరు మాకు ఆశీర్వదించి ఇచ్చారని మేము నాయకులం కాదనీ సేవకులుగా ఉండి పని చేస్తామని మీరు ఆశీర్వదించి తీసుకొచ్చిన ఇందిరమ్మ రాజ్యం గడిచిన 99 రోజుల్లో ఎలా పనిచేస్తుందో మీరందరూ చూస్తున్నారని గడిల పాలన నుండి గడిలను బద్దలు కొట్టి సామాన్యులకు ఎమ్మెల్యే లు మంత్రులు ముఖ్యమంత్రిని నేరుగా ఏ టైం అయినా నేరుగా కలుసుకునే విధంగా పాలకులు ఉంటున్నారని 6 గ్యారంటీలు కూడా ఖచ్చితంగా ఈ ప్రభుత్వం అమలుకు కట్టుబడి ఉందని ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని చూస్తే రాయలసీమ గుర్తొస్తుందని పని చేయాలి అనుకుంటే చేసే వరకు నిద్రపోడని పట్టుబట్టి పని అయ్యే వరకు బాధ్యతగా వ్యవహరిస్తారని కోదాడ హుజూర్నగర్ వారు భార్యాభర్తలకు పిల్లలు లేకపోయినా మీరే మా పిల్లలంటూ మి వెన్నంటూ ఉంటూ ప్రజల కష్టసుఖాలు చూస్తూ ప్రతిక్షణం తపిస్తూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటు 2 నియోజకవర్గాలు అభివృద్ధి ధ్యేయంగా వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారని ఆ అభివృద్ధి మీ కళ్ళముందు కనిపిస్తుందని ఇలాంటి నాయకుడు మీకు దొరకడం అదృష్టం అని అన్నారు. అనంతరం మంత్రులకు నాయకులు జ్ఞాపకను అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి అధికారులు మహిళలు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు







# శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం





**సికె న్యూస్ , అనకాపల్లి మార్చి :14మాడుగుల** వి.మాడుగుల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మరిడి మాంబ అమ్మవారి తీర్ధ మహొత్సవము వేడుకకు డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు హజరై అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ వారు మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో వై.సి.పి విజయంలో బూత్ కన్వీనర్లదే కీలకపాత్ర:వైసిపి ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల ఇంఛార్జ్ బి.వి.ఆర్ చౌదరి.

- 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు.






**సికె న్యూస్ ,జీలుగుమిల్లి:** రానున్న 2024 ఎన్నికలలో వై.సి.పి పూర్తిస్థాయి మెజారిటీతో విజయం సాధించడంలో బూత్ కన్వీనర్లదేనని కీలకపాత్ర అని ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల ఇంఛార్జ్ బి.వి.ఆర్ చౌదరి తెలిపారు.గురువారం మండలం కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో కలిసి పాల్గొని బూత్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బి.వి.ఆర్ చౌదరి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతీ నియోజకవర్గంలో, ప్రతీ మండలంలో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించి వైసిపికి ఎందుకు ఓటువేయాలో వివరించాలని తెలిపారు.ముఖ్య నాయకులందరూ ఒక్కో బూత్ ను ఇంఛార్జ్ గా తీసుకుని సమిష్టిగా కృషిచేయాలని తెలిపారు.పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సమయం సుమారుగా 35 రోజులు మనందరికీ ముఖ్యమైన రోజులని కావున బూత్ కమిటీలు బాగా పనిచేస్తేనే మనం అత్యధిక మెజారిటీతో విజయం సాధించగలమని తెలిపారు.ఎన్నికలలో ప్రతీ ఒక్క ఓటు కీలకమైనదేనని కావున బూత్ కమిటీ కన్వీనర్లు,నాయకులు,కార్యకర్తలు గ్రామాలలోని మీ బూత్ లలో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్ పాలన గురించి వివరించి ప్రతీ ఒక్కరూ ఓటువేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.నేటి నుండి మండలంలోని 32 బూత్ లలో కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సభ్యులు నాయకులు,కార్యకర్తలతో కలిసి సుమారు నాలుగు గంటలు తమ సమయాన్ని కేటాయించి కృషిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మల్లం వసంతరావు,సర్పంచ్ చిర్రి జగదాంబ,మండల వై.సి.పి అధ్యక్షులు సందా ప్రసాద్,జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు బొదా శ్రీనివాసరెడ్డి,జె.సి.ఎస్ ఏలూరు జిల్లా కన్వీనర్ అనిల్ గౌడ్,జె.సి.ఎస్ పోలవరం కన్వీనర్ వాసిరెడ్డి మధుమధు,పోలవరం నియోజకవర్గ బూత్ కమిటీల ఇంఛార్జ్ కె.షణ్ముఖ్,మండల జె.సి.ఎస్ కన్వీనర్ వనమా రామకృష్ణ,గూడవల్లి శ్రీనివాస్,చిట్టిబొమ్మ శ్రీనివాసరావు,కక్కిరాల చక్రి,కక్కిరాల రాము,చాత్రాతి భవానీ,ఉప్పల రాంపండు,మొడియం రామచంద్రం, కొరారి రాఘవులు,తగరం రాంబాబు,పేరాబత్తుల వినయ్, సిరిబత్తుల భాస్కర్,శ్రీపతి సాయి,కుమ్మరి టోనీ,కుసుమ వెంకట్,కొప్పుల సత్యనారాయణ,గంగుల రమేష్,గంధం బోస్,మామిళ్ల కనకరాజు,సూరిశెట్టి ఏసు,కొప్పుల ప్రసాద్,బొంతు రామకృష్ణ,ఎంపిటిసి లు,సర్పంచ్ లు మరియు బూత్ కమిటీ కన్వీనర్లు,కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**సికె న్యూస్ , మార్చి 14, జిల్లా ప్రతినిధి, పెంచలయ్య :** వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని స్టాలిన్ నగర్,బుంగ బావి సెంటర్ కి చెందిన ఉస్మాన్ భాష సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలోని తిరుమల పట్టాభి నగర్ కి చెందిన రేష్మ 20 సంవత్సరాలు వయస్సు యువతి తో రెండు సంవత్సరాలు క్రితం వివాహం అయింది. వీరికి పది నెలలు నవాషాద్ అనే బాలుడు ఉన్నాడు. వివాహం అయినప్పటి నుండి వరకట్న వేధింపులతో భర్త ఉస్మాన్ భాష, అత్తమామలు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని రేష్మ తల్లిదండ్రులు తెలిపారు.ఇటీవల అదనంగా రెండు లక్షలు, గృహోపకరణాలు కోసం 30 వేల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. భర్త ఉస్మాన్ భాష, అత్త,మామలు కలిసి రేష్మను వరకట్న వేధింపులకు గురి చేయడంతో బుధవారం రాత్రి ఎవరు లేని సమయంలో రేష్మా (20 సంవత్సరాలు )వయస్సు కలిగిన వివాహిత స్లాబ్ ఉక్కు కు ఉరి వేసుకుని మృతి చెందింది.ఉరి వేసుకొని కొన ఊపిరి తో ఉన్నా రేష్మా ను కుటుంబ సభ్యులు స్థానిక ప్రవేట్ వైద్యశాల కు




తరలించారు.అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం కందుకూరు ప్రవేట్ హాస్పిటల్ కి తీసుకోని వెళ్లారు. అక్కడ వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రీరామ్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# గిరిజన ఉద్యోగుల ద్రోహమే జగన్ రెడ్డి ప్రభుత్వ విధానం.

**సికె న్యూస్ ,** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గిరిజన ఉద్యోగులు ఎన్నడూ లేనంతగా అన్యాయంకు గురయ్యారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహర ప్రసాద్ వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గిరిజన వ్యతిరేక విధానాలతో పాలన సాగించిన జగన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో గిరిజన ఓటు దెబ్బేంటో రుచి చూడబోతున్నారని హెచ్చరించారు. ఉద్యోగుల సంక్షేమమే అజెండాగా గత తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తే..జగన్ రెడ్డి వారిని మోసం చేయడమే విధానంగా పెట్టుకున్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు 43% ఫిట్మెంట్ ఇస్తే.. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని రివర్స్ చేసిందని మండిపడ్డారు. సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి జగన్ రెడ్డి మడమ త్రిప్పాడన్నారు. సిపిఎస్ ఏంటో తెలియక జగన్ రెడ్డి హామీ ఇచ్చాడని తన పెద పాలేరు సజ్జల రామకృష్ణారెడ్డితో చెప్పించిన విధానం చూస్తే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఏ విధంగా మోసం చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలని నరహరి ప్రసాద్ కోరారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి జిపిఎస్ అనే కొత్త విధానాన్ని తీసుకువచ్చి మరో కొత్త మోసానికి తెరలేపారన్నారు. గిరిజన ఉద్యోగులకు ఇవ్వాల్సిన కరువు భృత్యం జాప్యం చేస్తూ గిరిజనుల ఉసురు పోసుకుంటోదని అన్నారు. ఏ ప్రభుత్వమైనా పీఆర్సీ కమిటీ ఆధారంగా ఫిట్‌మెంట్లను నిర్దేశిస్తుంది. కానీ, ఈ దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం చరిత్రలో మొట్ట మొదటిసారి పీఆర్సీ నివేదిక ఆధారంగా కాకుండా ఆఫీసర్స్ కమిటీ నివేదిక ఆధారంగా ఫిట్‌మెంట్ నిర్ణయించింది. ఐఆర్ 27% కంటే తక్కువగా 23% ఫిట్మెంట్ ఇచ్చి ఉద్యోగుల జీతాల్లో కోత కోసిన ముఖ్యమంత్రి దేశంలో జగన్ రెడ్డి ఒక్కడే అని ఎద్దేవా చేశారు.




ఉద్యోగులు వారి అవసరాల నిమిత్తం..అనగా పిల్లల పెళ్లిళ్లు, చదువులు, ఆరోగ్య అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములను సైతం వారికి తెలియకుండా దోచుకున్న గిరిజన ద్రోహి జగన్ రెడ్డి. గిరిజన ఉద్యోగులు వారు దాచుకున్నన నిధుల కోసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి జగన్ రెడ్డి తీసుకొచ్చారు. హెచ్ఆర్ ను సెక్రటరీయేట్ ఉద్యోగులకు 30 నుంచి 24 శాతానికి, ఇతర ఉద్యోగులకు 20% నుంచి 16% తగ్గించి ప్రభుత్వ ఉద్యోగులకు తీరని అన్యాయం చేసిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ అని విరుచుకుపడ్డారు.